
అమరావతి | ఆదివారం | డిసెంబర్ | 23 | 2018 సాక్షి

SAKSHI - DT - 23-12-2018

# అపూర్వం గిరిజన సాహిత్యం




సదస్సులో ప్రసంగిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, వేదికపై సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు తదితరులు



గోండుల సంప్రదాయ గీతాలు ఆలపిస్తున్న గిరిజనులు

- సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్
- ప్రారంభమైన గిరిజన సాహిత్య సదస్సు
- రెండు రోజుల పాటు నిర్వహణ

**విజయవాడ కల్చరల్ :** గిరిజన సాహిత్యం అపూర్వమైనది, గిరిజన సాహిత్యాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత కవులు, రచయితలు, ప్రభుత్వాలపై ఉందని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ తెలుగు రచయిత కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ, ఏపీ సృజనాత్మక సమితి సంస్థల ఆధ్వర్యంలో బందరురోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో రెండు రోజులపాటు తెలుగు ప్రాంతాల గిరిజ సాహిత్య సదస్సు జరుగుతోంది. శనివారం నాటి ప్రారంభ సభను ప్రారంభించిన ఇనాక్ మాట్లాడుతూ గిరిజన సాహిత్యం, జీవితం, తెలుగు భాషా వైభవాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం దేశంలో 700పైగా గిరిజన తెగలున్నాయని, వాటిలో ఎక్కువ శాతం తెలుగు రాష్ట్రాల్లో ఉన్నాయని గుర్తు చేశారు. గిరిజనలు మౌఖిక సాహిత్యం నుంచి లిఖిత సాహిత్యం దిశగా నడుస్తున్నారన్నారు. గిరిజన సంప్రదాయాలు, గిరిజన తెగలు అంశంగా ఆయన ప్రసంగించారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ విజయభాస్కర్, గిరిజన సాహిత్యవేత్త భక్తవత్సలం నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రచయితలు సాహిత్య సదస్సులో పాల్గొన్ని గిరిజన కథా సాహిత్యం, గిరిజన స్త్రీల అభివృద్ధి, గిరిజన పాటలు అంశాలుగా జరిగిన సదస్సులో తమ వాణిని వినిపించారు. సాహిత్య సదస్సులో ఆదిలాబాద్ జిల్లా గోండుల సంప్రదాయ గీతాలతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్, శ్రీకాకుళం కళాకారులు వివిధ సాంస్కృతిక అంశాలను ప్రదర్శించారు. గిరిజన సాహిత్య సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు తమ అభిప్రాయాలను 'సాక్షి'తో పంచుకున్నారు.

**నేటి కార్యక్రమాలు**

ఆదివారంతో తెలుగు ప్రాంతాల గిరిజనుల సాహిత్యంపై రెండు రోజుల సదస్సు ముగుస్తుంది. గిరిజన కథా సాహిత్యం, రాజగోండుల సంప్రదాయ మౌఖిక సాహిత్యం, సమకాలీన రచనలు అంశంగా ప్రసంగాలుంటాయి.

## అభివృద్ధి దిశగా గిరిజనులు



గిరిజనులు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. సంప్రదాయాల పట్ల మక్కువ చూపిస్తూనే, భాషా సాంస్కృతులను అధ్యయనం చేస్తూ వారి జీవిత విధానం, ఆవేదన, అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. స్త్రీల దృక్పథంలోనూ మార్పు కనిపిస్తోంది. గిరిజన కుటుంబాల్లో స్త్రీలు చదువు పట్ల ఆసక్తి చూపుతున్నారు.

– కుంజా కల్యాణి, రచయిత్రి, మెహబూబాబాద్

## భాషే సంస్కృతికి పునాది



కాలం మారుతోంది. గిరిజనులు వేగవంతమైన జీవన విధానానికి అలవాటు పడుతూనే వారి సంప్రదాయాలను వదులుకోవడంలేదు. గిరిజన సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ సదస్సులో నిపుణుల అభిప్రాయాలను పుస్తక రూపంలోకి తీసుకురావాలి. సాహిత్య సదస్సులు విస్తృతం కావాలి.

– పద్దం అనసూయ, కథా రచయిత, పాల్వంచ

## జానపద సాహిత్యంలో స్త్రీల పాత్ర అపరిమితం



జానపద సాహిత్యం జాతీయ సంపద. ఈ సాహిత్యాన్ని పరిరక్షించుకోవాలి. స్త్రీల సాహిత్యం సంఘ జీవనానికి పునాది. స్త్రీలలోని మాతృత్వమే సహజంగా స్త్రీ సారస్వతంగా ఉద్భవించింది. మానవ జీవితాన్ని తీర్చిదిద్దేది భావుకతే. అది గిరిజన సాహిత్యమైన.. ఇతర సాహిత్యమైనా సాహిత్య సదస్సుల్లో స్త్రీల ప్రాధాన్యతను పెంచాలి.– డాక్టర్ అంచె విజయలక్ష్మి, విశ్రాంత తెలుగు అధ్యాపకురాలు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గుంటూరు

23-12-18

# దూరం వల్లే వ్యవహారశైలిలో మార్పు

ANDHRA JYOTHI - DT - 23-12-18

» గిరిజన సాహిత్యాలపై సదస్సులో

తెలుగు రచయిత ఆచార్య ఇనాక్

**విజయవాడ కల్చరల్, డిసెంబరు 22:** తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో గిరిజనులు ఎవరికి వారు దూరంగా ఉండటం వల్ల వేర్వేరు వ్యవహార శైలి అలవర్చుకున్నారని తెలుగు రచయిత ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో హలోని ఠాగూర్ మెమోరియల్ లైబ్రరీ హాల్‌లో తెలుగు ప్రాంతాల గిరిజన సాహిత్యాలపై రెండు రోజుల సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిపై ఆధారపడి బతికే తెగలు అడవులు, కొండల్లో నివసిస్తారని, సంచార జాతులు మాత్రం ఊరూరా తిరుగుతూ ఒక గుంపునకు మరో గుంపునకు దూరంగా ఉంటారన్నారు. ఎవరి భాషలు వారికే పరిమితమై, ఒకరికి ఒకరు సమంత భాగ్యాలు లేక సమాచార వినిమయం లేని కారణంగా గిరిజన తెగలు గుర్తింపు నకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం గిరిజనులను ఇండో ఆర్యన్, ద్రావిడ, టిబెట్ బర్మా, అండమాన్, ఆస్ట్రో ఏసియన్‌లుగా విభజించిం దన్నారు. తెలంగాణలో ద్రావిడ గిరిజనులు, ఆంధ్ర ప్రాంతంలో ఇండో - ఆర్యన్ (బంజార, లంబాడీ)లు ఉన్నారన్నారు. తెలుగు జాతికి తెలిసిన రంగులు 12నని, కానీ గిరిజనులు 312 రంగులను తెలుగు జాతికి పరిచయం చేశారన్నారు. చేనేత కార్మికులు వీటిని బాగా వినియోగించుకుంటున్నారన్నారు. గిరిజన సంక్షేమ సంఘ నాయకుడు ఆర్.ఎస్.దొర మాట్లాడుతూ గిరిజన



సదస్సులో కళను ప్రదర్శిస్తున్న గిరిజనులు

జీవితాల్లో ప్రతి కార్యక్రమంలోనూ మద్యం, మాంసం సాధారణ విషయమన్నారు. సోదరుల్లో ఎవరు మరణించినా వారి భార్యను రెండో వ్యక్తి వివాహమాడటం బయట సమాజ ఆచార వ్యవహారాలకు కొత్తగా ఉంటుందన్నారు. జానపద విజ్ఞానవేత్త ఆచార్య భక్తవత్సల రెడ్డి మాట్లాడారు. అకాడమి కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రచయిత వాసిరెడ్డి నవీన్, ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ డాక్టర్ డి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

రెండో సదస్సు గిరిజన గాధా సాహిత్యంపై జరిగింది. సమ్మెట నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించగా బంజారా చారిత్రక గాధలపై సాహితీవేత్త భట్టు రమేష్ మాట్లాడారు. నాయకపోడుల కొర్ర రాజుల కథల్లో పద్మనాయక చరిత్రపై సాహితీవేత్త ఎ.మల్లికార్జున్ ప్రసంగించారు. నాయకపోడుల లక్ష్మీదేవర సంబురంపై గిరిజన సాహితి రచయిత పసుల బుచ్చన్న ప్రసంగించారు. 'అడవి అమ్మ మా యమ్మ అతి పేదదమ్మా... అనుకున్నది ఒక్కటి చీరా, ఆ చీర రంగేమో ఆకు పచ్చనది, ఆ తల్లి మనసేమో రామా చక్కనిది" అంటూ గిరిజన సాహిత్యంలో పాటపాడి అలరించారు. మూడవ సదస్సులో గిరిజనుల పాటలపై చర్చ నిర్వహించారు. కొండరెడ్ల పెండ్లి పాటలపై రచయిత పల్లాల బొర్రం రెడ్డి, చెంచుల ఆహారం సేకరణ పాటలు - దాసరి చిన్న మూగన్న వివరించారు. సవరల ప్రేమ, పెళ్లి పాటలు - రచయిత ఆరిక కృష్ణారావు, సుశీల విశదీకరించారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. నాల్గవ సదస్సులో "గిరిజన స్త్రీల అభివృద్ధి" అనే అంశంపై చర్చ సాగింది. ఈ సభలో పి.సత్యవతి అధ్యక్షత వహించగా కోయ పాటలను - కోడి నీలిమ, గోండు పాటలు - సడ్మేక లలిత, కథా పఠనం - పద్దం అనసూయ, కవిత పఠనంపై - కుంజా కళ్యాణి ప్రసంగించారు. అనంతరం ఆదిలాబాద్‌కు (ఆదిలాబాద్ రాజ గోండుల సదర్ బీడీ) చెందిన కుమ్ర లింగు బృందం ప్రదర్శించిన కథ అలరించింది. శ్రీకాకుళం జిల్లా బిడ్డిక రైకన్న బృందం (సవరల థాంగ్ సేంగ్‌ల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పాల్గొని కళాకారులను అభినందించారు.

SUNDAY PIONEER - DT - 23-12-2018.

# Governments should protect girijan sects: Sahitya Akademi

**PNS** ■ VIJAYAWADA

As many as 30 girijan sects are prevalent in both Telugu speaking States of Andhra Pradesh, and it is the responsibility of the respective Governments to safeguard their literature, language, and dialects.

Speaking at the two-day seminar on 'Tribal literature in Telugu speaking areas' organized by Sahitya Akademi here on Saturday, Akademi secretary K. Sreenivasa Rao said that the State governments should take extra interest in safeguarding girijan literature and customs.

"Adivasi literature is the basis for the present-day literature and Adivasis can be considered as ancestors of the present day literature."



Writer Enoch at the 'Tribal Literature in Telugu Speaking Areas' seminar in Vijayawada on Saturday

He said each Girijan society had a rich literary heritage. He said the world had advanced technologically thus encouraging people to pamper written literature. "Several unrecognized languages are facing the threat of extinction. Modern day youth hardly care for them". He said the phenomenon was shared all over the world as several countries did not care for tribal literature and their prosperity.

"The tribal and girijan literature is full of the struggle of the tribes, their survival, valour, and prosperity."

Renowned writer Enoch said girijan and tribal literature world over could be treated as historical research materials for various studies.

Mr. Rao also said the development of civilization and technology led to a dilution of the girijan literature. "They are losing their native flavour."

He said even as the some of the established languages are facing extinction; the State governments should come up with a concrete plan to protect and safeguard girijan literature.

He said Sahitya Akademi staged a seminar on Banjana literature at Vizag last year which was a success.

The day witnessed talk on tribal mythologies, tribal songs, and tribal women expressions.

A dance group from Srikakulam performed Savara Thongseng Dance, a tribal gyration of the region.

Deputy Speaker Mandali Buddha Prasad was the chief guest of the seminar in which D Vizia Bhaskar, Director, Department of Language and Culture, eminent folklore artist Bhakthavatsala Reddy, veteran tribal leader R S Dora and renowned Telugu writer Enoch took part.